భద్రాచలం: ఆలయం వద్ద కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు, భద్రాచలం: పూజలు చేస్తున్న భక్తులు, పర్ణశాల: శివాలయంలో పూజలు చేస్తున్న మహిళా భక్తులు, పాల్వంచ రూరల్: చండీహోమంలో పాల్గొన్న భక్తులు

అన్నపురెడ్డిపల్లి: జ్యోతులు వెలిగిస్తున్న భక్తులు

చేరనీ నీ పాద 'దీపం'..

జిల్లాలో వైభవంగా కార్తీక పౌర్ణమి పూజలు
ఆయా మండలాల్లో కిక్కిరిసిన శైవ క్షేత్రాలు
వేకువజామునే ఒత్తులు వెలిచించిన భక్తులు

'ఆరనీకుమా ఈ దీపం కార్తీకదీపం.. చేరనీ నీ పాద దీపం.. కర్పూర దీపం..' అంటూ మహిళా భక్తులందరూ కార్తీక దీపాలు వెలిగిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మహిళా భక్తులు వేకువజామునే స్థానిక జలాశయాలకు వెళ్లి పుణ్యసాన్నాలు ఆచరించారు. అనంతరం ఆలయాలకు చేరుకొని 365 ఒత్తులు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. వేలాదిమంది భక్తులు తరలిరావడంతో భద్రాచలం వద్ద గౌతమీ తీరం భక్తులతో కిటకిటలాడింది. నదీ స్నానాల అనంతరం అరటి దొప్పల్లో దీపాలు వెలిగించి పావన గోదావరిలో వదిలారు. అక్కడే ఉన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భద్రాచలం, పర్ణశాలల్లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో, పాల్వంచ కనకదుర్గ ఆలయంలో, కొత్తగూడెం విఘ్నేశ్వర ఆయలంలో కార్తీక పౌర్ణమి సందడి కన్పించింది.

- నమస్తే నెట్‌వర్క్

అన్నపురెడ్డిపల్లి: పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

అన్నపురెడ్డిపల్లి: పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తాటి, అశ్వారావుపేట రూరల్: పూజ చేస్తున్న మహిళ, అశ్వారావుపేట రూరల్: మామిళ్లవారిగూడెం శివాలయంలో.., అశ్వారావుపేట: స్వయం పాకం అందిస్తున్న మహిళలు, అశ్వారావుపేట టౌన్‌లో..

అశ్వారావుపేట టౌన్: 365 వత్తులను వెలిగిస్తున్న మహిళలు, దమ్మపేట: పూజలు చేస్తున్న భక్తులు, దమ్మపేట రూరల్: మహాదీపం ఆవిష్కృతం, ములకలపల్లి: పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, టేకులపల్లి: పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఇల్లెందు: పూజలు చేస్తున్న భక్తులు, ఇల్లెందు రూరల్: పూజలు నిర్వహిస్తున్న భక్తులు, కొత్తగూడెం టౌన్: దీపాలు వెలిగిస్తున్న భక్తులు, కొత్తగూడెం: అన్నపురెడ్డిపల్లి శివాలంయలో కార్తికదీపాలు వెలిగిస్తున్న భక్తులు

పాల్వంచ: కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేస్తున్న భక్తులు, భద్రాచలం: అభిషేకం చేస్తున్న అర్చకులు, కొత్తగూడెం టౌన్: కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

భద్రాచలం, నవంబర్ 15: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

శ్రీఅభయాంజనేయస్వామికి వెండి కవచాలు అలంకరణ

భద్రాచలం, నవంబర్ 15: పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ వద్ద ఉన్న శ్రీఅభయాంజనేయస్వామికి హైదరాబాద్‌కు చెందిన భక్తులు తల్లపనేని భవానీదేవి, కుమారులు శ్రీధర్, శ్రీకాంత్‌లు 13 కిలోల వెండితో రూ.18లక్షల విలువగల వెండి కవచాలను బహూకరించారు. వాటిని అర్చకులు స్వామివారికి శుక్రవారం అలంకరించారు.

అయ్యప్పల నగర సంకీర్తన

దుమ్ముగూడెం, నవంబర్ 15: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో అయ్యప్ప, భవానీ, సాయిబాబా దీక్షలు చేపట్టిన మాలదారులు శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి మాలధారులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించగా భక్తులు పాల్గొని పూజలు చేశారు. సంకీర్తనలో గురుస్వాములు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజన యువతికి గ్రూప్-4 ఉద్యోగం

అనూష

దమ్మపేట రూరల్, నవంబర్ 15: మండలంలోని గట్టుగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి నల్లబోతుల అనూష, గ్రూప్-4 ఉద్యోగం సాధించారు. గిరిజన సహకార సంస్థలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులయ్యారు. ఆమె తన స్వగ్రామం గట్టుగూడెంలో ప్రాథమిక విద్య, సత్తుపల్లి మండలం బి.గంగారంలో పదోతరగతి, నూజివీడులోని ట్రిబుల్ ఐటీలో బీటెక్ (సివిల్ ఇంజినీరింగ్) పూర్తి చేశారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

బూర్గంపహాడ్, నవంబర్ 15: ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ ముజాహిద్ సర్వే అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని బూర్గంపహాడ్, సారపాక గ్రామాల్లో జరిగిన సర్వేను ఆయన పరిశీలించారు. సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లను అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహారావు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

రగ్గుల పంపిణీ

ములకలపల్లి, నవంబర్ 15: ములకలపల్లి సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పుష్పాల జగన్నాథం వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబీకులు శుక్రవారం స్థానిక కుమ్రం భీం నగర్‌లోని పేదలకు రగ్గులను పంపిణీ చేశారు. పుష్పాల చందర్‌రావు, నందకూరి లక్ష్మి, బండారు పోచాలు, బండారు శివ, పుష్పాల సాయి పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 15: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం నాటి కార్యక్రమంలో చిత్ర లేఖనం, పద్య పోటీలు జరిగాయి. కొత్తగూడెం ఎంఈవో ప్రభుదయాళ్, గ్రంథ పాలకురాలు మణిమృదుల పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి

మణుగూరు టౌన్, నవంబర్ 15: ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి సరైన వసతులు కల్పించకుండా రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మణుగూరు మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల వద్ద సరైన వసతులు కల్పించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై రైతులకు కావాల్సిన ధాన్యం బస్తాలు, బరకాలను అందించి ఆదుకోవాలని అన్నారు. రైతు భరోసా, రైతులకు రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్, ప్రకటించిన ప్రభుత్వం నేటికీ ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అటవీ భూమిలో గుడిసెల నిర్మాణం

అశ్వారావుపేట, నవంబర్ 15: ఇళ్ళ స్థలాల కోసం అటవీ భూమిని గిరిజనులు శుక్రవారం సీపీఐ-ఎంఎల్ (మాస్‌లైన్) ఆధ్వర్యంలో ఆక్రమించి గుడిసెలు నిర్మించారు. మండలంలోని వినాయకపురం గ్రామానికి చెందిన నిరుపేద గిరిజనులు ఇళ్ల స్థలాల కోసం కొన్నేళ్లుగా ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే, శుక్రవారం మామిళ్ళవారిగూడెం రోడ్డులోగల అటవీ భూమిని సీపీఐ-ఎంఎల్ (మాస్‌లైన్) ఆధ్వర్యంలో శుక్రవారం ఆక్రమించి గుడిసెలు నిర్మించుకున్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మోహన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. విషయాన్ని దమ్మపేట ఫారెస్ట్ రేంజర్ కరుణాకర్ దృష్టికి తీసుకెళ్లారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

స్థానిక వనరులతో ఇటుకల తయారీకి ప్రత్యేక శిక్షణ

కలెక్టర్ జితేశ్ వి పాటిల్

తయారుచేసిన ఇటుకలను ఎమ్మెల్యేలకు చూపుతున్న కలెక్టర్ జితేష్ విపాటిల్

భద్రాచలం, నవంబర్ 15: తక్కువ పెట్టుబడితో గ్రామాల్లో లభించే వనరులతో మన్నికైన ఇటుకలు తయారు చేసేందుకు ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం వైటీసీలో మట్టితో తయారు చేసిన ఇటుకలను ఆయన ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణకు చూపించి వివరించారు. మట్టితో తయారుచేసిన ఇటుకలు వాటి తయారీ విధానం, తయారీకి అవసరమైన ముడిసరుకుల గురించి వివరించారు. సహజంగా గ్రామాల్లో దొరికే మట్టి పంట చేల గట్లలో దొరికే రాళ్లతో మనకు అవసరమైన సైజులో ఇటుకలు తయారు చేసి ఇంటిని నిర్మించుకోవచ్చన్నారు. ఇటుకల తయారీకి ఏడుశాతం మట్టి, రెండు శాతం సున్నం, ఒక శాతం సిమెంటు కలిపి 20రోజుల పాటు ఆరబెట్టి వాటితో ఇంటి నిర్మాణాలు చేపడితే పదేళ్లపాటు ఇళ్లు చెక్కుచెదరదని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం 80మందికి శిక్షణ ఇప్పిస్తున్నామని, ప్రతి గ్రామంలో మట్టితో తయారుచేసే ఇటుకలకు సంబంధించి యంత్రాలు సరఫరా చేస్తామన్నారు. గిరిజన యువతీ, యువకులు చిన్నతరహా పరిశ్రమల ఇటుకల తయారీని ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్, ఏవో రాంబాబు, డీఈ హరీశ్, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నర్సరీని సందర్శించిన కలెక్టర్

బూర్గంపహాడ్, నవంబర్ 15: మండలంలోని సందెళ్ల రామాపురం నర్సరీని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ శుక్రవారం సందర్శించారు. నర్సరీలోని మొక్కల వివరాలను ఫారెస్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో వెదురు మొక్కలు ఉన్నాయా అని అడగ్గా లక్ష వరకు ఉన్నాయని ఫారెస్టు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఆయన వెంట డీఆర్‌డీఏ అధికారి విద్యాచందన, ఎఫ్‌బీవోలు భీమ్‌చంద్, ఉపేంద్ర ఉన్నారు.

బిర్సా ముండాకు నివాళి

లక్ష్మీదేవిపల్లి: నివాళి అర్పిస్తున్న ఆదివాసీ నాయకులు, అశ్వారావుపేట రూరల్‌లో..

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 15: గిరిజనుల అభ్యున్నతికి ఉద్యమించిన బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయనకు అధికారులు, నాయకులు నివాళి అర్పించారు. మండలవ్యాప్తంగా పంచాయతీ కార్యాలయాల వద్ద జరిగిన జయంత్యుత్సవాల్లో ప్రత్యేకాధికారులు ప్రవీణ్ కుమార్, ప్రసాద్, స్వప్న, శివ ప్రసాద్, నాయకులు కొర్రి మల్లయ్య, దారా ప్రసాద్, మడకం నాగేశ్వరావు, పాయం చిన్న, కె.నాగేశ్వరావు, మంగరాజు పాల్గొన్నారు.

టేకులపల్లిలో..

టేకులపల్లి, నవంబర్ 15: బిర్సా ముండా జయంతి సందర్భంగా మండలంలోని గిరిజన పంచాయతీల వద్ద ప్రత్యేక గ్రామ సభలను ప్రత్యేకాధికారులు శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో రవీందర్‌రావు, నాయకులు వీరభద్రం, సురేష్, లక్ష్మణ్, నోముల భానుచందర్, పంచాయతీ కార్యదర్శులు దీప్తి, రమేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్‌లో..

పాల్వంచ రూరల్, నవంబర్ 15: మండలంలోని రంగాపురంలో జరిగిన వేడుకలో సీడీపీవో లక్ష్మిప్రసన్న, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లిలో..

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 15: లక్ష్మీదేవిపల్లి గ్రామంలో జరిగిన వేడుకలో పంచాయతీ కార్యదర్శి సాంబయ్య, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు వంక కార్తీక్, కార్యదర్శి పూనెం మహాలక్ష్మి, పీహెచ్‌సీ డాక్టర్ పాయం పుష్పభారతి, ఏఎన్ఎం పాయం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్: మాట్లాడుతున్న అధికారులు, నాయకులు

బూర్గంపహాడ్‌లో..

బూర్గంపహాడ్, నవంబర్ 15: మండలంలోని సారపాకలో బిర్సా ముండా జయంతిని శుక్రవారం అధికారులు, గిరిజనులు నిర్వహించారు. సారపాక పంచాయతీ కార్యాలయంలో ఈవో కంది మహేశ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి బిర్సా ముండా జయంతిని నిర్వహించారు. తొలుత బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి ఆయ న గిరిజనులకు చేసిన సేవలు కొ నియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి, కొనకంచి శ్రీను, ఏసోబు, తిరుపతి, కాంగ్రెస్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

అశ్వారావుపేట/పాల్వంచ/టేకులపల్లి, నవంబర్ 15: అశ్వారావుపేట విద్యుత్ సర్కిల్ పరిధిలో 220/కేవీ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో శుక్రవారం ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు. డిస్కం ఏడీఈ వెంకటరత్నం ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు.

పాల్వంచ..

- పాల్వంచలోని 220 కేవీ సీతారాంపట్నం సబ్ స్టేషన్‌లో శనివారం మరమ్మతులు జరగనున్నాయి. ఈ కారణంగా, యానంబైలు, జగన్నాథపురం, నాగారం 33/11 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలోని కిన్నెరసాని, పునుకుల, కోడిపుంజుల వాగు, రెడ్డిగూడెం, ఉల్వనూరు బంజారా, చంద్రాలగూడెం, పాండురంగాపురం, సోములగూడెం, బసవతారకం కాలనీ, కేశవాపురం, జగన్నాథపురం, నాగారం, సంగెం, తోగ్గూడెం, నారాయణరావుపేట, దంతెలబోరు గ్రామాలకు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు. ఏఈ రవీందర్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు.

టేకులపల్లి..

- టేకులపల్లి మండలం కోయగూడెం సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10.00 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ బుజ్జి కన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బూర్గంపహాడ్..

బూర్గంపహాడ్, నవంబర్ 15: మండలంలోని చెరువుసింగారం, ముసలిమడుగు, కృష్ణసాగర్ గ్రామాల్లో 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7:00 నుంచి 10:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ట్రాన్స్‌కో ఏఈ గుర్రం ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సారపాక మసీద్ అధ్యక్షుడిగా మహమ్మద్ ఖాన్

బూర్గంపహాడ్, నవంబర్ 15: మండలంలోని సారపాక పెద్ద మసీద్ (మస్జిద్ ఏ దావత్) అధ్యక్షుడిగా మహమ్మద్‌ఖాన్‌ను ముస్లిం మతపెద్దలు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహమ్మద్‌ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు ముస్లిం మతపెద్దలకు, సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మసీద్ అభివృద్ధికి కృషిచేస్తానని, కమిటీ సభ్యులను త్వరలోనే ఎన్నుకుంటామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పాల్వంచ రూరల్, నవంబర్ 15: మండలంలోని సోములగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఏవో శంభోశంకర్, డీటీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అశ్వాపురం, నవంబర్15: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.7.50 లక్షల విలువ గల చెక్కులను మండలంలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బిక్షమయ్య, రామకృష్ణ, రమేశ్‌బాబు, వీరభద్రం, వెంకటరెడ్డి, వీరరఘువులు తదితరులు పాల్గొన్నారు.

'దాడులను సహించం'

ఇల్లెందు రూరల్, నవంబర్ 15: లంబాడా గిరిజనులపై దాడులను సహించేది లేదని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అ.ఈశ్వర భావ్‌సింగ్‌నాయక్ అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని రొంపేడులో లంబాడా గిరిజన నాయకుల సమావేశంలో మాట్లాడారు. లగచర్ల గ్రామంలో గిరిజనులపై ప్రభుత్వ దాడిని ఖండించారు.

ముమ్మరంగా వరి కోతలు

చండ్రుగొండ, నవంబర్ 15: మండలవ్యాప్తంగా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. గంటకు వరికోత మిషన్‌కు రూ.3వేల నుంచి రూ.3400 వరకు యజమానులు డిమాండ్ చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

టేకులపల్లి, నవంబర్ 15: స్థానిక కేసీఆర్ కాలనీకి చెందిన గుగులోత్ చందు(35), రెండేళ్ల నుంచి కిడ్నీ సంబంధ వ్యాధితో బాధపడుతున్నాడు. జీవితంపై విరక్తితో అతడు గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో కలుపు మందు తాగాడు. ఆస్పత్రిలో శుక్రవారం సాయంత్రం మృతిచెందాడు. అతడి తండ్రి సామ్య ఫిర్యాదుతో కేసును ఎస్సై పోగుల సురేశ్ దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

అశ్వారావుపేట, నవంబర్ 15: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మండలంలోని గుమ్మడపల్లి గ్రామానికి చెందిన మర్లపాటి వెంకన్నబాబు(20), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరుకు ఏడాది క్రితం ఉపాధి కోసం వలస వెళ్లాడు. అతడు గురువారం స్వగ్రామంలో అయ్యప్ప పడిపూజకు హాజరయ్యాడు. ద్విచక్ర వాహనంపై శుక్రవారం గుంటూరుకు బయలుదేరాడు. గుంటూరు-విజయవాడ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు.

డోజర్‌కు నిప్పు

ఇల్లెందు రూరల్, నవంబర్ 15: పొలం వద్ద ఉంచిన డోజర్‌కు దుండగులు నిప్పంటించారు. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాలు.. ఇల్లెందు మండలం మిట్టపల్లి గ్రామ రైతు లకావత్ రాంబాబు, గురువారం మధ్యాహ్నం తన పొలంలో డోజర్‌తో దుక్కి దున్నాడు. దానిని ఆ రోజు రాత్రి అక్కడే ఉంచాడు. ఉదయం వెళ్లేసరికి ఆ డోజర్ తగలబడి కనిపించింది. దీని విలువ రూ.12 లక్షలు ఉంటుంది. తన డోజర్‌కు దుండగులు తగలబెట్టారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

గుట్కా ప్యాకెట్లు పట్టివేత

పాల్వంచ రూరల్, నవంబర్ 15: మండలంలోని తోగ్గూడెం తండాలో శుక్రవారం రూరల్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. స్థానిక వ్యాపారి వాంకుడోతు శంకర్ నుంచి రూ.6,635 విలువైన గుట్కా, ఖైనీ ప్యాకెట్లను స్వాధీనపర్చుకున్నారు. ఆ వ్యాపారిపై కేసు నమోదు చేశారు.